క్లుప్తంగా

నాగిరెడ్డిపేట తహసీల్దార్‌గా మహేందర్ కుమార్



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట తహసీల్దార్‌గా మహేందర్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మెదక్ జిల్లా నార్సింగి మండల డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన మహేందర్ కుమార్ పదోన్నతి పొంది కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చారు.శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను స్థానిక ఎంపీపీ రాజ్‌దాస్ శాలువాతో కప్పి సత్కరించారు.

బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా ప్రవీణ్



రామారెడ్డి(ఎల్లారెడ్డి): కాంగ్రెస్ రామారెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా మద్దికుంట గ్రామానికి చెందిన బండి ప్రవీణ్‌ను నియమించారు. ఈ మేరకు శుక్రవారం కామారెడ్డిలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ నియామకపత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మండల వ్యాప్తంగా వివరించి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని ప్రవీణ్ తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ శుక్రవారం పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రోడ్డు వేసిన అనంతరం క్యూరింగ్ కచ్చితంగా చేయాలని అన్నారు.

రైస్‌కుక్కర్ల పంపిణీ



భిక్కనూరు: శ్రావణ మాసం సందర్భంగా భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన గంప రాజేశం–రాధబాయి దంపతులు నిరుపేదలైన 500 మంది మహిళలకు రైస్ కుక్కర్లతో పాటు ఐదు కిలోల బియ్యాన్ని శుక్రవారం పంపిణీ చేశారు. శ్రావణ మాసం సందర్భంగా లక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంప రాజేశం –రాధాబాయి దంపతులు మాట్లాడుతూ.. నిరుపేదలకు అవసరమైన వస్తువులను అందించడంలో ఎంతో తృప్తి ఉంటుందన్నారు. గతంలో కూడా తాము 1016 మంది నిరుపేద మహిలకు చీరలు, స్టీల్ సామగ్రి పంపిణీ చేశామన్నారు. నిరుపేదలకు సేవ చేయడం తమ భాగ్యంగా భావిస్తున్నామన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ..

భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలోని బీఆర్ఎస్ కార్యకర్త గౌడ రాజమౌళి భార్య లక్ష్మి శుక్రవారం ఆకస్మికంగా మృతిచెందింది. గౌడ రాజమౌళి నిరుపేద కావడంతో ఈ విషయం తెలుసుకున్న గ్రామ ఎంపీటీసీ సభ్యుడు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి రూ. 5 వేలు అంత్యక్రియల నిమిత్తం అందజేశారు. ఆయన వెంట నేతలు సింగిరెడ్డి రాజిరెడ్డి, పెరుక సిద్దరాములు, దాసరి రంజిత్‌లు ఉన్నారు.

నేతాజీకి నివాళులు



కామారెడ్డి అర్బన్: నేతాజీ సుభాస్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా చైర్మన్ పి.రాజేశ్వర్, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు. స్వాతంత్య్ర పోరాటంలో నేతాజీ పోరాట పటిమను వారు కొనియాడారు.

వ్యాయామాలు చేయించాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్): ప్రతి రోజు దివ్యాంగ పిల్లలకు ఇంటి దగ్గర వ్యాయామాలు చేయించాలని పిల్లల తల్లిదండ్రులకు ఫిజియోథెరపిస్ట్ విశాలాక్షి సూచించారు. శుక్రవారం ఎంఆర్సీ కార్యాలయంలో ఎంఈవో దేవి సింగ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపి క్యాంప్ నిర్వహించి, దివ్యాంగ పిల్లలకు వ్యాయామాలు చేయించారు. అనంతరం తల్లిదండ్రులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో గంగాధర్, రాందాస్, రాథోడ్ బలరాం, తదితరులు పాల్గొన్నారు.



మోకు దెబ్బ ఆధ్వర్యంలో..



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ



బీఎస్పీ నాయకులు



పిట్లంలో..



పెద్దకొడప్‌గల్ గాంధీ చౌరస్తాలో..



ఎల్లారెడ్డిలో..



రాజంపేటలో..

ఘనంగా సర్దార్ పాపన్న జయంతి



మాందాపూర్‌లో..



బాన్సువాడలో పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నేతలు మాట్లాడుతూ..మొగలులను ఎదిరించి గోల్కొండ కోటపై బహుజన జెండాను ఎగురవేసిన నాయకులు పాపన్న అని గుర్తు చేశారు. బహుజనులను ఏకం చేసి పోరాటం చేసిన ఘనత పాపన్నగౌడ్‌దని అన్నారు. అటువంటి మహానేతను ఆదర్శంగా తీసుకుని బహుజనులు ముందుకు సాగాలని సూచించారు.



దోమకొండలో..



గోపాల్‌పేటలో..



తాడ్వాయి మండలం ఎండ్రియాల్‌లో..



లింగంపేటలో..

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై మురళి

దోమకొండ: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చదువుతోనే భవిష్యత్ ఉంటుందని ఎస్సై మురళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. మైనర్లు వాహనాలు నడపొద్దని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఇంట్లో తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా చైల్డ్ లేబర్ యాక్ట్ గురించి వారికి తెలియజేశారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు బాబూరావ్, నర్సింహారెడ్డి, జనార్దన్, రాజేశ్వర్, పోలీస్ సిబ్బంది రమేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): పాఠశాల చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నాగిరెడ్డిపేట సర్పంచ్ సునీతారెడ్డి సూచించారు. నాగిరెడ్డిపేట కస్తూర్బా పాఠశాలను శుక్రవారం వైద్యసిబ్బందితో కలిసి ఆమె సందర్శించి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందితో పాఠశాల ఆవరణలో గడ్డి మందు పిచికారీ చేయించారు. పంచాయతీ కార్యదర్శి కార్తీక్, ఏఎన్‌ఎం లత ఉన్నారు.

వానాకాలంలోనే వట్టి పోతున్న బోర్లు



ఎండిపోతున్న పంటను చూపుతున్న రైతు సత్తయ్య

రామారెడ్డి (ఎల్లారెడ్డి): జూలై 10 తర్వాత వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతులు ఎనలేని సంతోషంతో సాగుకు సన్నద్ధమయ్యారు. వరి సాగుకే మొగ్గు చూపారు. పది రోజుల పాటు ఏకధాటిగా కురిసిన వర్షాలతో మండలంలోని చెరువులు, కుంటలు పొంగిపొర్లాయి. ఆ తర్వాత ఆగస్టు నెలలో వానలు కురవకపోవడంతో మండలంలో చాలాచోట్ల బోర్లు వట్టిపోతున్నాయి. రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన లింగరబోయిన సత్తయ్య అనే రైతు 2 ఎకరాల 10 గుంటలలో వరి సాగు చేశాడు. బోరు బావి వట్టి పోతుండడంతో ఇప్పటికే ఎకరానికిపైగా పొలం బీటలు వారింది. ఇప్పటివరకు రూ.35 వేలు ఖర్చు పెట్టానని రైతు వాపోయారు. పెట్టిన పెట్టుబడి కూడా చేతికి వచ్చేలా లేదని రైతు ఆవేదన చెందుతున్నారు.

ఆర్థిక సాయం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి

భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసే హిందీ ఉపాధ్యాయుడు ఉదయ్ దత్ ఈనెల 15వ తేదిన మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబానికి పీఆర్‌టీయూ తరఫున ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం ఉన్నత పాఠశాలలో ఉదయ్ దత్ సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రఘోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ.. మృతి చెందిన హిందీ ఉపాధ్యాయడు ఉదయ్ దత్ ప్రతి నెలా తనకు వచ్చిన వేతనాన్ని నిరుపేదలకు వృద్ధాశ్రమాలకు ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. ఉదయ్ దత్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉదయ్ దత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. రెండు నిమిషాల మౌనం పాటించారు. పీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీపాల్‌రెడ్డి, కమలాకర్‌రావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, కుషాల్, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు తాడ్వాయిలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీబాయి తెలిపారు. మొదటి సంవత్సరం బైపీసీలో మూడు, ఎంపీసీలో ఐదు సీట్లు మిగిలి ఉన్నాయన్నారు.

ఐటీఐ కళాశాలలో..

బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలోని ఐటీఐ కళాశాలలో మూడో విడతలో అడ్మిషన్లు కొనసాగుతున్నాయని ప్రిన్సిపాల్ వెంకట్ శివ రావు తెలిపారు. ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఎలక్ట్రీషియన్, టైలరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, పదవ తరగతి ఫెయిల్ అయిన వారు కూడా దరఖాస్తు చేయవచ్చని తెలిపారు.

ఇంటర్ అడ్మిషన్లకు గడువు పెంపు

మద్నూర్(జుక్కల్): పెద్ద ఎక్లార గేటు వద్ద గల గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ల కోసం ఈ నెల 30 వరకు గడువును పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సవిత తెలిపారు. పూర్తి వివరాలకు 9704550265, 9666605599 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

నేడు 5కే రన్

ఎల్లారెడ్డి/బిచ్కుంద/నస్రుల్లాబాద్: ఎల్లారెడ్డి, బిచ్కుంద, నస్రుల్లాబాద్ మండల కేంద్రాల్లో శనివారం 5కే రన్ నిర్వహించనున్నట్లు ఎల్లారెడ్డి ఆర్డీవో రాథోడ్ రమేశ్, బిచ్కుంద తహసీల్దార్ లక్ష్మణ్, నస్రుల్లాబాద్ తహసీల్దార్ రాజు శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటు విలువ తెలియజేసేందుకు శనివారం ఉదయం 6 గంటలకు 5కే రన్ నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కచ్చితంగా పాల్గొనాలని కోరారు.

కంపోస్ట్ తయారీపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

బాన్సువాడ: బీర్కూర్‌లో శుక్రవారం కంపోస్ట్ ఎరువుల తయారీపై వ్యవసాయ కళాశాల(జగిత్యాల) ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బీర్కూర్‌లో కంపోస్ట్ పిట్‌ను నిర్మించి ఎరువుల తయారీ గురించి వివరించారు. ఆగస్టు 16 నుంచి 22 వరకు వయ్యారిభామ అవగాహన వారోత్సవాలు జరుగుతున్నాయని, భారతదేశంలో పరిచయమైన భయంకరమైన కలుపు మొక్క, వయ్యారిభామ, కాంగ్రెస్ గడ్డి నిర్మూలనపై వ్యవసాయానికి ఉపయోగపడే కంపోస్ట్‌ను 45 రోజుల్లో ఎలా తయారు చేయవచ్చో రైతులకు అవగాహన కల్పించారు. ఏపీవో భాగయ్య, ఆర్ఐ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో భానుప్రకాష్, ఏఈవో శ్రావణ్‌కుమార్, విద్యార్థులు సుమంత్, సాయిచందన్ తదితరులున్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజలో పాల్గొన్న వెంకట రమణారెడ్డి



క్యాసంపల్లిలో .. ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు

రాజంపేట: పొందూరి గ్రామంలో శుక్రవాం కురుమ సంఘం కల్యాణ మండపం నిర్మాణానికి కామారెడ్డి బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి భూమి పూజ చేశారు. కురుమ సంఘం ఆహ్వానం మేరకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. మండల అధ్యక్షుడు గంగారెడ్డి, కార్యదర్శి పిట్ల శ్రీను, బీజెవైఎం అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన జీపీ భవన నిర్మాణానికి..

కామారెడ్డి రూరల్: క్యాసంపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, హనుమాన్ ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్‌లు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నిమ్మ మోహన్ రెడ్డి, సర్పంచ్ సందిరి మంజుల నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ బాలకిషన్‌గౌడ్, ఎంపీటీసీ కోరంద భాగ్యలక్ష్మి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు..

లింగంపేట(ఎల్లారెడ్డి): ముస్తాపూర్‌లో శుక్రవారం ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు ప్రముఖ న్యాయవాది నారాయణ భూమి పూజ చేశారు. గ్రామానికి చెందిన శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ లక్ష్మణ్‌గౌడ్, సాయాగౌడ్, కిష్టయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

భావ్‌సార్ క్షత్రియ సమాజం కమ్యూనిటీ భవనానికి.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలో భావ్‌సార్ క్షత్రియ సమాజం కమ్యూనిటీ భవనానికి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శుక్రవారం భూమిపూజ చేశారు. సంఘం నాయకులు రాజేందర్‌నాథ్, అమృత్, శ్రీనివాస్ తదితరులున్నారు.



ముస్తాపూర్‌లో.. న్యాయవాది నారాయణ



భూమిపూజ చేస్తున్న ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్

ఇచ్చిన హామీలను అమలు చేయండి



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

కామారెడ్డి టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వ హామీల అమలులో జాప్యం, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో మానవహారం, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అవదూత నరేందర్ మాట్లాడుతూ.. గడిచిన 9 ఏళ్లలో కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అనేక హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, ఇంకా అనేక హామీలను అమలు చేయలేదన్నారు. దళిత బంధు, డబుల్ బెడ్‌రూం ఇల్లు, కొత్తగా బీసీ బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలు బీఆర్ఎస్‌కు చెందిన వారికే ఇస్తూ అర్హులని విస్మరిస్తున్నారని ఆరోపించారు.

కొనసాగుతున్న స్వీపర్ల దీక్షలు



కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేస్తున్న పార్ట్‌టైం స్వీపర్లు

కామారెడ్డి రూరల్: పార్ట్ టైం స్వీపర్ల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాటికి 54వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ్వంది సత్యం మాట్లాడుతూ.. 40 ఏళ్ల నుంచి పనిచేస్తుంటే రూ.4 వేల వేతనం ఇస్తున్నారని వాపోయారు. ఏవీఎస్‌రెడ్డి కమిటీ సిఫారసు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్ట్‌టైం స్వీపర్లు సిద్దిరాములు, మునీరోద్దిన్, గంగయ్య, భూమయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి



మెల్లకుంటతండాలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎంపీవో శ్రీనివా



నర్వలో సర్వే చేస్తున్న పంచాయతీ అధికారులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా చేపట్టాలని నాగిరెడ్డిపేట ఎంపీవో శ్రీనివాస్ సూచించారు. మెల్లకుంటతండాలో చేపట్టిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించారు. దరఖాస్తుల్లోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

సర్వేలో బిజీ బిజీ..

నిజాంసాగర్(జుక్కల్): గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు వెల్లువలా రావడంతో గ్రామ పంచాయతీ అధికారులు సర్వేలో బిజీ బిజీగా ఉన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు ఖాళీ స్థలాలు, నిర్మాణంలో ఉన్న ఇళ్ల కొలతలు నిర్వహించారు.గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్, బ్యాంకు ఖాతాలు, ఓటర్ ఐడీ, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లు, రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలను సేకరిస్తున్నారు. అర్హుల జాబితాను గ్రామ పంచాయతీల వారీగా ఆన్‌లైన్ చేస్తున్నట్లు పంచాయతీ అధికారులు తెలిపారు.

సంక్షిప్తం

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఫిజియోథెరపి చికిత్సలు నిర్వహించారు. ఆయా గ్రామాల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాల పిల్లలకు చికిత్సలు చేస్తూ, తల్లిదండ్రులకు సూచనలిచ్చారు. ఐఆర్‌టీలు చిన్నసాయిలు, సునీల్ కుమార్ ఉన్నారు.

ఎండ్రియాల్‌లో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి): ఎండ్రియాల్‌లో ఆరోగ్య భారతి సహకారంతో న్యూఇండియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. 600 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు భాస్కర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు భాస్కర్‌రావు, వైద్య బృందం హాజీనాయక్, మనోహర్‌రెడ్డి, భూపతిగౌడ్, మహిపాల్‌రెడ్డి, శివాజీ,రావు పాల్గొన్నారు.

'టీకాలు తప్పనిసరిగా వేయించాలి'

కామారెడ్డి రూరల్: ముందు జాగ్రత్తగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేయించాలని మండల పశువైద్యాధికారి రవికిరణ్ సూచించారు. టేక్రియాల్‌లో శుక్రవారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సీజన్లో పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా వేసే టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెక్రటరీ రాజేష్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బల్వంత్‌రావు, వీఏ సాయిరెడ్డి, హెచ్ఏ ప్రవీణ్‌గౌడ్, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

పశువుల వ్యాధులపై అవగాహన

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి సింగిల్ విండో ఆధ్వర్యంలో షెడ్ నిర్వహణ, గడ్డి సాగు పద్ధతులు, వ్యాధి నివారణ చర్యలు, పశువులకు వచ్చే వివిధ రకాల వ్యాధులపై పశు వైద్యాధికారి బాబు అవగాహన కల్పించారు. గ్రామంలోని రైతు చిన్నయ్య పశువుల క్షేత్రాన్ని సందర్శించారు. ఆ రైతు పాడి అభివృద్ధికి అవలంభిస్తోన్న పద్ధతులను వివరించారు. సహజ సిద్ధమైన పద్ధతులతో అందుబాటులో ఉండే పదార్థాలతో ఏ విధంగా చేసుకోవచ్చనే విషయంపై అవగాహన కల్పించారు. పశు వైద్యాధికారులు శ్రీనివాస్, శివానంద్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మురికి కాలువ నిర్మాణ పనులు ప్రారంభం

భిక్కనూరు: గుర్జకుంటలో మురికి కాలువ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రూ.' 10 లక్షల నిధులతో ఈ నిర్మాణ పనులను చేపట్టినట్టు బీఆర్ఎస్ నేత కందాడి రమేశ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీనర్సింలు, నాయకులు యాస బాల్‌రెడ్డి, కొత్తనర్సింలు, రమేష్, బాల భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స.హ. చట్టంతో అన్ని వివరాలు పొందవచ్చు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): సమాచార హక్కు చట్టం ద్వారా అన్ని వివరాలను పొందవచ్చని స.హ చట్టం పరిరక్షణ సమితి సభ్యులు లింగమయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులకు చట్టం పట్ల అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టం ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం పొందవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు అనిల్ తదితరులున్నారు.